

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 28 జూన్ 2025

పేజీలు 8


## యూరియా కోసం రైతుల పడిగాపులు

- శ్రీకాళహస్తిలో పక్కదారి పడుతున్న యూరియా
- రైతు భరోసా కేంద్రాల్లో కానరాని యూరియా
- నకిలీ పురుగు మందులు. ఎరువులు దర్జాగా విక్రయాలు







**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరా లేక అల్లాడుతున్నారు. రైతు భరోసా కేంద్రాలు. శ్రీకాళహస్తి ప్రైవేట్ అంగళ్ళ దగ్గర రైతులు అవస్థలు పడుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేరుశనగ. వరి. ఇతర పంటలకు యూరియా ప్రధానంగా అవసరం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నెల నుండి యూరియా దొరకక రైతులు ముప్పు తిప్పలు పడుతున్నారు. సచివాలయం రైతు భరోసా కేంద్రాలు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు. సింగల్ విండో కేంద్రాలు కొద్ది కూడా యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ రబీ సీజన్లో యూరియా. సబ్సిడీ ఎరువులు ముందుగానే నిల్వలు ఉంచుకోవాలి. ప్రైవేట్ ఫెర్టిలైజర్స్ షాపులలో ఎరువులు ఎక్కువ ధరలకు విక్రయాలు జరుపుతున్నారు. సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటు పడి తనిఖీలు చేయడం లేదు. శ్రీకాళహస్తి పట్టణంలో నాసిరకమైన. కాలం చెల్లిన పురుగు మందులు. కలుపు మందులు. ఎరువులు దర్జాగా విక్రయాలు జరుపుతున్నారు. తనిఖీ అధికారులు పత్తా లేకుండా పోతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా శ్రీకాళహస్తిలో యూరియా కొరత ఏర్పడింది. రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు యూరియా కొరకు పడి కాపులు

మిగతా 2లో

## ఉద్యాన శాఖ అధికారి ఉన్నట్టా.. లేనట్టా..!



- టమోటా పంటపై తెగుళ్లు విజృంభన
- భారీగా పడిపోయిన దిగుబడులు
- నష్టపోతున్న రైతులు
- రైతుల గోడు పట్టని ఉద్యాన శాఖ అధికారి

**వి.కోట, మేజర్‌న్యూస్:** వేసవిలో విస్తారంగా సాగు చేశారు... ఓవైపు నీటి కొరత... మరోవైపు తెగుళ్ల తాకడి....టమోటా రైతుని బెంబేలెత్తిస్తోంది... రైతును పట్టించుకోవాల్సిన ఉద్యాన శాఖ పత్తాలేదు... ఫలితంగా తెగుళ్లు విజృంభిస్తున్నాయి.. దిగుబడులు భారీగా పతనమయ్యాయి.. ధరలు ఘనంగా ఉన్న పెట్టుబడి రాలేని దుస్థితి నెలకొంది....ఉద్యాన శాఖ అధికారి నిర్లక్ష్యం టమోటా రైతుని కోలుకోని దెబ్బతీస్తోంది. చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్లో అత్యధికంగా రైతులు టమోటా సాగు చేపడతారు.ప్రతి ఏటా సాగుకు రభీ సీజన్ అనుకూల కాలం కావడంతో రైతులు టమోటా పైనే ఆధారపడతారు. ఆధునిక విధానాల్లో సాగు చేపడుతున్నారు. వి.కోట,పలమనేరు,బైరెడ్డిపల్లి మండలాల్లో రైతులు టమోటా పండిస్తున్నారు.సుమారు 300 హెక్టార్లలో పంట సాగయింది.ఫిబ్రవరి నుండి జూన్ దాకా రైతులు విడతల వారీగా టమోటా సాగు చేపడుతున్నారు. టమోటా వివిధ దశలలో ఉంది.ప్రస్తుతం టమోటా అత్యధికంగా దిగుబడి దశలో ఉంది. మార్కెట్లో టమోటా కొద్దిగ గప్పుగా బాగున్నాయి. అయితే దిగుబడి భారీగా పతనమయింది. గాలుల తాపం, వేడుగాలులు,అప్పుడప్పుడు కురిసిన వర్షం టమోటాపై తీవ్ర ప్రభావం చూపింది.రకరకాల తెగుళు విజృంభించాయి.ఎరువుల యాజమాన్యం చేపట్టిన పంటలో మార్పు రావడం లేదు.సస్యరక్షణ పేరుతో మందులు పిచికారి చేసిన తెగుళ్లు అదుపులోకి రాలేదు. తీవ్ర నీటి ఎద్దడిలో పంటను కాపాడుకోవడానికి టమోటా రైతులు ఆపసోపాలు పడుతున్నారు. మరోవైపు తెగుళ్లు తాకడితో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఉద్యాన రైతులకి అందుబాటులో ఉండాల్సిన ఉద్యాన శాఖ అధికారి

మిగతా 2లో


నేటి దినపత్రిక సూర్యకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షర ప్రపంచంలో చురుకైన అక్షరాలతో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వం పరిష్కరించే పరిష్కారాన్ని ప్రజలకు చేరవేస్తూ.. పత్రికా ప్రపంచంలో అడుగుపెట్టి 18 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 19వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి వారి సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు ఈ మా, మన పత్రిక మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని అందరి ప్రశంసలు పొందాలని కోరుకుంటూ..

నేటి దినపత్రిక సూర్య పురపాలక సంఘ మరియు నియోజకవర్గ పరిధిలోని అభిమానులు, పుంగనూరు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

మొదటిపేజీ తరువాయి....

కాస్తున్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వెంటనే స్పందించి రైతులకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులు కోరుతున్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో యూరియా దొరకక రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత పది రోజులు నుండి యూరియా లేక రైతులు అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులకు యూరియా అందుబాటులోకి తేవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులు కోరుతున్నారు.

## వైద్య ఆరోగ్య సిబ్బంది హాస్టల్ తనిఖీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు బిసి బాలుర వసతి గృహంలో ఏర్పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పారా మెడికల్ సిబ్బంది. వసతి గృహ పరిసరాలను, తాగు నీరు, పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్‌లు సుబ్బరాయుడు, తులసీ నాథ్, ఏఎన్ఎం రీటా, ఆశా వర్కర్లు లత, లోరా కుమారి, వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వేంకటేశ్వర్లు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యర్థాల కోసం గొయ్యి తీశారు... పూడ్చేదెన్నడో..?



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పట్టణ ప్రాంతంలో మిరియాల్ బాబు వీధి నాల్గవ వార్డులో మురుగు కాలువ ప్రమాదకరంగా మారింది. ఇక్కడి మురికి కాలువ మరమ్మత్తుల కోసం సిమెంట్ రోడ్డు పగలగొట్టిన పంచాయతీ సిబ్బంది మరమ్మత్తుల అనంతరం పట్టించుకున్న పాపాన పోలేదు. సీసీ రోడ్డు కాలువ తెరుచుకోవడంతో ఇనుపచువ్వలు తేలి.. భారీ గుంత కనిపిస్తుంది. ఇక్కడ నుంచే నిత్యం పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రమాదాల గొయ్యిని పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.ఏదేని అనుకోని ఘటన జరగక ముందే సంబంధిత పంచాయతీ సిబ్బంది పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలి అని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## తహసిల్దార్ ను కలిసిన మానటరింగ్ కమిటీ సభ్యులు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలానికి నూతనంగా వచ్చిన తాహసిల్దార్ హనుమంతును పెద్దపంజాణి మండల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ అధ్య క్షుడు కెలవాతి సుబ్రహ్మణ్యం,పెద్దపంజాణి మండల అధ్యక్షుడు మంజునాథ్, ప్రచార కార్యదర్శి తిప్పయ్య, కార్మిక సంఘం కార్యదర్శి దాశనంపల్లి శివయ్య,వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి జయప్ప, మండల కార్యదర్శి రామచంద్రయ్య, రెడ్డప్ప యూత్ లీడర్ వెంకటేష్,తీరువలప్ప, రంగప్ప, గంగులప్ప, రెడ్డప్ప, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో నేడు విద్యుత్ అంతరాయం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు రేపు అనగా 28 - 06-25 తేదీ శనివారం తుమ్మూరు 33/11కేవీ సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మత్తుల కొరకు ఉదయం9:00 గంటల నుంచి 1:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుంది. నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరు సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11కెవి ఫీడర్ లు అన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది.అంతేకాకుండా నాయుడుపేట పట్టణములోని తుమ్మూరు, చంద్రబాబునాయుడు కాలనీ, పాత ఎమ్మార్వో ఆఫీస్ ,భరత్ నగర్,ఎన్ఎస్ఆర్ కాలనీ,మంగపతి నాయుడు నగర్, కుమ్మరి వీధి, బేరిపేట,ఆర్ముగనగర్ ,రజకుల కాలనీ, మార్కెట్ వీధి, శివాలయం వీధి,గవర్నమెంట్ హాస్పిటల్ ,దర్గా రోడ్ ,రాజగోపాల పురం,శ్రీరామ్ నగర్ ,అశోక్ నగర్,బజార్ వీధి, గిండి వారి తోట,గరిడి వీధి,ఆర్టీసీ బస్టాండ్,గవర్నమెంట్ హాస్పిటల్ వీధి విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అందుకు నాయుడుపేట పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని నాయుడుపేట ఏఈ ఎన్.శివ శంకర్ తెలియజేశారు.

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో జై చంద్ర నాయుడు



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరిగిన ప్రపంచ ఎం ఎస్ ఎం ఈ దినోత్సవంలో సంబంధిత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను టిడిపి సీనియర్ నేత తొట్టంబేడు మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయచంద్ర నాయుడు కలిశారు.. జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా పరిశ్రమలను వికేంద్రీకరించాలని కోరారు.. తద్వారా కార్మికులు వలస వెళ్లే పరిస్థితి లేకుండా స్థానికంగా ఉపాధి పొందే అవకాశం కలుగుతుందన్నారు. స్థానికంగా అభివృద్ధి జరుగుతుందని మంత్రికి సూచించారు. ప్రపంచ ఎంఎస్ఎం ఈ దినోత్సవాన్ని తిరుపతి తాజ్ హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంఎస్ఎంఈ,సెర్ప్, ఎన్నారై ఎంపవర్మెంట్ అండ్ రిలేషన్స్ మినిస్టర్ కొండపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా మంత్రిని టీడీపీ సీనియర్ నేత తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయచంద్ర నాయుడు కలిశారు.. ఈ సందర్భంగా జయచంద్ర నాయుడు ప్రతిపాదనకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు..

## ఉద్యాన శాఖ అధికారి ఉన్నట్టా.. లేనట్టా...!

మొదటిపేజీ తరువాయి....



పత్తా లేకుండా పోయారు.రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యారు.రైతుల కోసం ప్రభుత్వం నియమించిన ఉద్యాన శాఖ అధికారి రైతులను పట్టించుకోకపోవడంపై రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. గ్రామాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించి టమోటా సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు, వాతావరణ మార్పులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టమోటా రైతులను అప్రమత్తం చేయాల్సి ఉంది.ఆపద కాలంలో పంటపై దాడి చేస్తున్న తెగుళ్ళకు గల కారణాలు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలపై ఉద్యాన శాఖ అధికారి కనీసం పట్టించుకోకపోవడం దారుణమని రైతులు వాపోతున్నారు.అసలు ఉద్యాన శాఖ అధికారి ఉన్నారా...లేరా...అన్న సమాచారం కూడా చెప్పే వారే దిక్కు లేదని రైతులు మాట్లాడుకుంటున్నారు. వి.కోట కేంద్రంగా పలమనేరు,బైరెడ్డిపల్లి మండలాలకు నియమించిన వి.కోట ఉద్యాన శాఖ అధికారి టమోటా రైతుకు ఇంత నష్టం జరుగుతున్న రైతుల వైపు కన్నెత్తి చూడకపోవడం అధికారి విధులకు నిలువెత్తు నిదర్శనమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతుల గోడు పట్టని ఉద్యాన శాఖ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అధికారి మూలంగా టమోటా రైతులు తీవ్ర నష్టాన్ని చెవి చూడాల్సిన దుస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటలపై తెగుళు ఆశించిన..ఏ రకం తెగుళ్ళు? ఎందుకు ఆశించాయో? చెప్పేవారు దిక్కు లేకపోవడంతో ప్రైవేట్ దుకాణ దారులు ఆశ్రయించాల్సిన దుస్థితి రైతుకు దాపురించిందని వారు వాపోతున్నారు.టమోట పంటలో అధికంగా ఆకు ముడత,చెట్టు ఆరోగ్యకరంగా వృద్ధి కాకపోవడం, కాయలు సైజు పెరగకపోవడం,ఆకులు పసుపు రంగుగా మారడం, మచ్చలు ఏర్పడడం లాంటి సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. టమోటా పంట సక్రమంగా పండితే..ఎకరా తోటకు కోతకు 200 నుంచి 400 బాక్సులు కోసేవి.ప్రస్తుతం 20 బాక్సులు రావడం గగనంగా మారింది.మార్కెట్ ధర ఆశాజనకంగా ఉన్న దిగుబడి పతనమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం మార్కెట్ ధర 15 కిలోల టమోట బాక్స్ 300రూపాయల నుంచి 250 రూపాయల దాకా పలుకుతోంది. పంటలు సక్రమంగా పండుంటే అధిక దిగుబడులు వచ్చేవి.ఆర్థికంగా నిలదొక్కుకునేవారు.అయితే తెగుళ్ల రైతుల పాలిట శాపంగా మారింది. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఉద్యాన రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉద్యాన శాఖ అధికారిపై కఠిన చర్యలు తీసుకొని టమోటా రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## లాడ్జిలో వ్యభిచారం.. ఇద్దరు అరెస్ట్

**– లాడ్జి రూంలో గుట్టుగా వ్యభిచారం**

**– దాడులు చేసిన పోలీసులు..యువతితో పాటు లాడ్జి ఓనర్ అరెస్ట్**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రీకాళహస్తి హైవే వద్దశివ సాయి లాడ్జిలో వ్యభిచారం బయటపడింది. వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి హైవే వద్ద శివ సాయి లాడ్జిలో వ్యభిచారం జరుగుతుందని సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. లాడ్జిలో వ్యభిచారం జరుగుతుందని సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందని ఈ దాడుల్లో యువతితోపాటు లాడ్జి ఓనర్ అయిన జయ రామయ్య నాయుడుని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణంలోని లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వ్యభిచారం, పేకాట, మద్యం ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి హెచ్చరించారు.లాడ్జీల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బస చేసేందుకు వచ్చే వారి పూర్తి వివరాలతో పాటు గుర్తింపు కార్డు జిరాక్సులు తీసుకోవాలన్నారు. మద్యం, జూదం, వ్యభిచారం నిషేధమని ఎవరైనా లాడ్జీల్లో వీటిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన సూచించారు. అనుమానించదగిన వ్యక్తులు వస్తే వెంటనే పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను చట్టానికి పట్టించి శాంతి భద్రతల పరిరక్షణలో తోడ్పాటునందించాలని ఆయన అన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చదళ్ళ గ్రామంలో వేలసియుండు శ్రీ సప్తమాతృక చౌడేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం ఎన్ వి ఆర్ ట్రస్ట్అధినేత జనసేన నేత అలయ ధర్మకర్త ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులుఅమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎన్.వి. ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో శివకుమార్ రెడ్డి ఎన్.వి. ఆర్ ట్రస్ట్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వారాహి దేవి రూపంలో భక్తులకు దర్శన భాగ్యం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువులో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. రెండవ రోజు శ్రీ లక్ష్మీవారాహీ దేవి రూపములో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు హోమాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీవారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. రెండవ రోజు 8000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు భక్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు తీవ్ర గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు యాదమరి మండలం కీనాటంపల్లి కి చెందిన రమేష్ కుమారుడు తమిలియన్ పల్లిపట్టు నుంచి చిత్తూరు వైపు తమ ఊరికి వస్తుండగా మార్గం మధ్యలో ఎస్ఆర్ పురం మండల కేంద్రం చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి పై ద్విచక్ర వాహన అదుపుతప్పి పడిపోవడంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన యువకుడ్ని 108 ద్వారా మెరుగైన వైద్యానికి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ప్రైవేట్ ఆసుపత్రి ప్రాంగణంలో ఈనెల 29వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి అధినేత డాక్టర్ రాజేంద్రన్ పేర్కొన్నారు.మిషన్ ఫర్ విజన్ ఆధ్వర్యంలో చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య బృందం రోగులను పరీక్షించి చికిత్స చేస్తారన్నారు. జూన్ 29 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందన్నారు.కంటికి సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. ఆపరేషన్ కోసం గుర్తించిన రోగులను చెన్నై సంకర నేత్రాలయ ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారన్నారు. అయితే వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు,మొబైల్ ఫోన్ తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలంటూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు,హెచ్ఆర్ పాలసీ,గ్రాడ్యుటీ, పింఛను,విధి నిర్వహణలో మృతి చెందితే రూ.10 లక్షలు,అంగవైకల్యం పొందిన వారికి రూ.5 లక్షలు,కుటుంబంలో ఒకిరికి ఉద్యోగం తది తర వాటిని అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శరవణ,ప్రధాన కార్యదర్శి డి.శివకుమార్, కోశాధికారి కే.ఆర్.శివప్రసాద్ గౌరవ సలహాదారు పి.వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎం.హరికృష్ణ, ఎన్.వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ టి.గోపాలాచారి, ఏ.ఉష యూనియన్ సభ్యులు కే.వీ.సునీల్ కుమార్, పి.శంకర్, ఎస్.పీరుల్లా, ఎం.వేలు, కే.సుజాత, వెంకటేష్, డియ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపదను సృష్టించాలి-డిపిఓ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చెత్త నుండి సంపదను సృష్టించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపలంలో జరుగుతున్న ఇంటింటా సత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో డిపిఓ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తలను వేరుచేసి డంపింగ్ యార్డ్‌కు తరలించాలన్నారు. తద్వారా వర్మీ కంపోస్టును తయారయ్యే విధంగా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు విధిగా చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నల్ల వెంగనపల్లి, వెదురుకుప్పంలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిపిఓ మాట్లాడుతూ ఇంటింటికి చెత్త సేకరణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల క్లీనింగ్ కార్యక్రమాలను సక్రంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలోఎంపీడీవో ఎల్ పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నిడుగుర్తి గ్రామ సచివాలయంను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తనిఖీ చేశారు. సచివాలయానికి సంబంధించిన పలు సమస్యల్ని ఎంపీడీఓ అడిగి తెలుసుకోవడం జరిగింది. సచివాలయం రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. సచివాలయానికి సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే ఎంపీడీఓ కార్యాలయంలో తెలపవలసిందిగా సంబంధిత పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. విధులు పట్ల ఎలాంటి అలసత్వం చేయకుండా సచివాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా వారి సమస్యలను తీర్చేలా నిబద్ధతతో కూడిన విధులు నిర్వర్తించాల్సిందిగా ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి సూచించడం జరిగినది. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రతి సర్వేలను జాగ్రత్తగా సకాలములో పూర్తి చేయవలసినదిగా సిబ్బందికి తెలియజేయడం జరిగినది. తప్పకుండా ప్రతి రోజు బయోమెట్రిక్ హాజరు వేయవలసిందిగా ఏమైనా కారణాల చేత బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేసి వెళ్లవలసిందిగా సిబ్బందికి తెలియజేయడం జరిగినది.

## బోయకొండలో అన్నదాన శిబిరాన్ని పరిశీలించిన గువ్వల రమేష్ రెడ్డి



**చౌడపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో నిర్వహించబడుతున్న ఉచిత అన్న ప్రసాద కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పరిశీలించారు. భక్తులకు అందించే అన్న ప్రసాదం సుచిగా రుచిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని పారిశుద్ధ్యన్ని పాటించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. భోజన నాణ్యత పై భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం తెలుగుదేశం పార్టీ నాయకులు బోయకొండ సుబ్బు, రెడ్డి ,రాధా ,అర్జున్ రాయల్, పవన్ కుమార్ ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మునీశ్వర స్వామి ఆలయము సమీపంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో బస్టాండ్ సమీపంలో వెలసియున్న శ్రీ మునీశ్వర ఆలయం వద్ద గౌరవనీయులు నగరి శాసనసభ్యులు సిఫార్సు మేరకు రెండు లక్షల విలువ గల సిమెంట్ రోడ్డు నిర్మాణం భూమి పూజ కార్యక్రమం జరిగింది. వేద పండితుల పర్యవేక్షణలో ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య దాతలు, ఆలయ నిర్మాణం నకు సహకరించిన భక్తులు, ఆలయ కమిటీ సేవా సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు. .విచ్చేసిన భక్తులందరికీ ఆలయ సేవకులు విభూది ప్రసాదములతో పాటు వివిధ రకాలైన ప్రసాదములు పంపిణీ చేశారు.

## సామాజిక సేవే జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ప్రధాన లక్ష్యం

**- బిజెపి సీనియర్ నాయకులు, జన జాగృతి ప్రధాన కార్యదర్శి చిట్టి బాబు కొల్లా**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** సామాజిక సేవే ప్రధాన లక్ష్యంగా జన జాగృతి స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని బిజెపి సీనియర్ నాయకులు, జన జాగృతి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు కొల్లా తెలిపారు. శుక్రవారం నగరం లోని స్థానిక ఎమ్మెస్సార్ మున్సిపల్ కాంప్లెక్స్‌లో జన జాగృతి స్వచ్ఛంద సంస్థ కార్యాలయాన్ని బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి చిత్తూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వసంత కుమార్ మాట్లాడుతూ జన జాగృతి సంస్థ గత దశాబ్దంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ ఉంది. భవిష్యత్తులో కూడా విద్య వైద్య రంగాల్లో తన కార్యక్రమాలను విస్తరించాలని కోరారు. జన జాగృతి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ, పదవ తరగతికి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి, ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పైన అవగాహన కార్యక్రమాలు, బడుగు బలహీన వర్గాల బాలికలకు ఉచిత దుస్తులు పంపిణీ, మెడికల్ కళాశాలల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు , ఓటర్ల నమోదు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించుట తదితర కార్యక్రమాలను జన జాగృతి సంస్థ నిర్వహిస్తుంది. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు అనసూయ, ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, బిజెపి టిడిపి జనసేన నాయకులు, బ్రహ్మానంద రెడ్డి, రామభద్ర, కరుణాకర్ సిద్దు, రాజు, ప్రభు, నాగరాజ, సోమనాథ్, చంద్రన్, షంషేర్, రెడ్డి మస్తాన్, కవితా సురేష్ ,నవీన్, శేఖర్, శోభన్ బాబు, సాయి ప్రతాప్, షౌకత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జి తెలుగు అందిస్తున్న సూపర్ హిట్ సినిమా 'తండేల్'.. ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు




**తిరుపతి, మేజర్‌న్యూస్:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ 'తండేల్' ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ 'తండేల్' ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే.చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన 'తండేల్' సినిమా ప్రతిష్ఠాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్పై రూపొందింది. ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథ రాజు (నాగ చైతన్య) అనే చేపల వేటగాడు, అతని బాల్య స్నేహితురాలు సత్య (సాయి పల్లవి) జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఒక భయంకర తుఫాను కారణంగా రాజు వెళ్లిన బోటు విదేశీ జలాల్లోకి చేరడంతో అతను పాకిస్థాన్ అధికారుల చేతిలో బందీ అవుతాడు. పాకిస్థాన్ నుంచి రాజు ఎలా తిరిగి వచ్చాడు? రాజుని విడిపించడానికి సత్య ఏం చేసింది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే 'తండేల్' సినిమా చూడాల్సిందే. అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. శ్రోతలు ఈ కాంటెస్టో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి ఆర్జే అడిగే ప్రశ్నలకు 9586060601 వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపించాలి. ఈ కాంటెస్టో గెలుపొందిన విజేతలను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి.

## ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు ప్రారంభం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు శుక్రవారం ఉదయం వేద పండితులు మంత్రోచ్ఛారణ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు.



మధ్యాహ్నం రేవతి ప్రసాద్ బాబు మిల్క్ డైరీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భాగవతా దారిని రెడ్డమ్మ వారిచే పాండవ జననం హరికథలు నిర్వహించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాట్య కళామండలి కిరణ్ కుమార్ వారిచే వీధి నాటకం నిర్వహించారు. ఆలయము చుట్టు గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, ఉభయదారులుగా పడమటి వీధి యాదవ కులస్తులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పి.హెచ్.సి వైద్యాధికారిగా కృష్ణ చైతన్య

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా కృష్ణ చైతన్య నియమితులయ్యారు. శుక్రవారం పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ క్రమంలో ఆరోగ్య సిబ్బంది వైద్యాధికారిని కలిసి అభినందనలు తెలిపారు.



**పురపాలక సంఘ కార్యాలయము, గూడూరు**
**ఇ-ప్రోక్యూర్ షార్టు టెండరు ప్రకటన**

టెండర్ నోటీసు: Roc.No. 506/2025/E1 తేది: 28.06.2025

**IFB.No. 01/E1/2025 (3rd Call), 05/E1/2025,06/E1/2025**

గూడూరు పురపాలక సంఘం (తిరుపతి జిల్లా) పరిధిలో సాధారణ నిధులతో 3 పనులకు 1. Providing central lighting from Vinayaka Swamy Temple near RTC Bus Stand to Royal Enfield Showroom in Gudur Municipality (Est: 70.00 lakhs) పనికి సంబంధించి టెండరు మూడవ పిలుపు మరియు 2. Providing a CC Road from koppala varalakshmi house to chadramouleeswara swamy temple in nellatur (Est: 14.20 Lakhs) 3. Residential area solid waste handling, street sweeping, litter collection, delistation of drains and related sanitation activities for a period of 1 month for 3 micro pockets on BUY/HIRE, Own and OPERATE (BOD) basis for 9th secretariat (10th ward) premises (EST cost:4.35 Lakhs) మొదటి పిలుపు తేది:28.06.2025 ఉదయం 10:30 గం॥ నుండి షెడ్యూలు ప్రారంభము మరియు బిడ్ స్వీకరించుటకు చివరి తేది 06.07.2025 మ.3.00గం॥ వరకు, మిగతా వివరములకు ఇ-ప్రోక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurment.gov.in వెబ్ సైట్ లో చూడగలరు. ఫోన్ నెం. 9642256759

8-10

కమీషనర్: గూడూరు పురపాలక సంఘం.

## జూలై 2న సీఎం కుప్పం పర్యటన - అధికారులతో సమీక్ష సమావేశం



**కుప్పం, మేజర్‌న్యూస్:** జూలై 2న కుప్పంలో జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో, డీఎస్పీ, జోన్ మేనేజర్-ఏపీఐఐసి చిత్తూరు , తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

## ఈవీఎం గోడౌన్ వద్ద నిరంతరం పటిష్ట భద్రత ఉండేలా చూసుకోవాలి : కలెక్టర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం గోదామును శుక్రవారం రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి సుధారాణి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్, రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలోని తోతాపురి మామిడి రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటోంది : కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలోని తోతాపురి మామిడి రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటోందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 8 మామిడి గుజ్జు పరిశ్రమలు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 43 మామిడి గుజ్జుపరిశ్రమలు ఉన్నాయని, మామిడి పంటకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు నష్టం రాకూడదని భావించి తోతాపురి రకం మామిడికి ప్రభుత్వం ద్వారా ఒక కిలోకి రూ. 4 మద్దతు ధర చెల్లించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం దీనికి సంబంధించి నిబంధనలను జారీ చేయడం జరిగిందని, ఇందులో భాగంగా తోతాపురి మామిడి మద్దతు ధర కిలో 12 రూపాయలు మామిడి గుజ్జు పరిశ్రమలు చెల్లించు ధర కిలోకి రూ. 8, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహక ధర కిలోకి రూ. 4లుగా నిర్ణయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం ప్రకారం జిల్లాలోని 8 గుజ్జు ఫ్యాక్టరీల దగ్గర, మార్కెట్ యార్డ ల దగ్గర, రాంపులు, మండీలు, కలెక్షన్స్ సెంటర్లు దగ్గర రెండు షిఫ్టుల్లో సుమారు 136 మంది అధికారులను నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అలాగే జూన్ 7వ తేదీన ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, రెవిన్యూ, గ్రామవార్డు సచివాలయ శాఖ సిబ్బందితో వాట్సాప్ గ్రూప్ ని ఏర్పాటు చేసి, జూమ్ మీటింగ్‌లు నిర్వహిస్తూ అందరి అధికారులను నిరంతరం పర్యవేక్షించే విధంగా జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఇందు లో భాగంగా జిల్లా పర్యటన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉద్యాన వాన, సిరి కల్చర్ డైరెక్టర్ డా కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా అధికారుల బృందంతో దామలచెరువు మండీలను పర్యవేక్షించి అక్కడి రైతులతో,మండి యజమానులతో మామిడి సమస్యలపై మాట్లాడి చివరికాయ వరకు ప్రభుత్వం మద్దతు ధర ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారన్నారు. ఉద్యాన ,వ్యవసాయ, రెవెన్యూ అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు చివరి మామిడి కాయ వరకు మద్దతు ధర ఉంటుందని, మామిడి కాయలు పక్వానికి వచ్చినప్పుడే కోయాలని, ఏ ఫ్యాక్టరీ దగ్గర వేచి ఉండు సమయం తక్కువగా ఉందో అక్కడికే మామిడి కాయల్ని తోలాలని, పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా గ్రామసభలు అన్ని మండలాలలో నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గుజ్జు పరిశ్రమలను , రాంపులను, దామలచెరువు మండీలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామన్నారు.

## తడలో హెచ్‌పి గ్యాస్ గోడౌన్ ధ్వంసం

### - 10 లక్షల విలువ చేసే 408 హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు అదృశ్యం
### - పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్యాస్ ఏజెన్సీ సుభాషిని

**తడ, మేజర్‌న్యూస్:** తడ మండల పరిధిలోని బోడిలింగాలపాడు సమీపంలో ఉన్న హెచ్.పీ గ్యాస్ గోడౌన్ ను ధ్వంసం చేసి అందులో ఉన్న గ్యాస్ సిలిండర్లు అదృశ్యం అయిన ఘటన తడ మండలంలో



కలకలం చోటు చేసుకుంది. గ్యాస్ ఏజెన్సీ సుభాషిని వివరాలు మేరకు తడ పట్టణానికి చెందిన స్వాతి రెస్టారెంట్ యజమాని పులి వెంకటరమణారెడ్డి గ్యాస్ గోడౌన్ ను ధ్వంసం చేయించి అందులో ఉన్న 19కేజీల సిలిండర్లు 33, 5కేజీల సిలిండర్లు 65, 14కేజీల సిలిండర్లు 312 మొత్తం 408 సిలిండర్లను తీసుకొని వెళ్ళినట్లు తెలిపారు. అయితే ఈ సిలిండర్లు ఉండే స్థలంను ఆమె తడ కు చెందిన రామకృష్ణ దగ్గర కొనుగోలు చేసుకున్నట్లు అయితే ఆ స్థలం పులి వెంకటరమణారెడ్డి లోను కోసం నాదగ్గర రాయించుకొని లోను ముగిసిన తర్వాత తిరిగి తనకు రాసి ఇవ్వమంటే ఇవ్వకపోవడంతో కోర్టులో కేసు నమోదు చేశానని ఆ కేసు గత మూడు సంవత్సరంలోగా జరుగుతున్నప్పటికీ పులి వెంకటరమణారెడ్డి గురువారం రాత్రి 2 గంటల సమయంలో జెసిబి ని తీసుకుని వచ్చి సీసీటీవీ లకు ఎదురుగా రేకులను అమర్చి బిల్డింగ్ మొత్తాన్ని ధ్వంసం చేసి సిలిండర్లు ఎత్తుకొని వెళ్ళిపోయారని తెలిపారు. ఒక దళిత మహిళలనని పులి వెంకటరమణారెడ్డి నన్ను ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గ్యాస్ గోడౌన్ ధ్వంసం, సిలిండర్లు చోరీ విషయమై తడ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.



## గంజాయి ముఠా గుట్టు రట్టు ..ఐదుగురు అరెస్ట్..
## 20 కిలోల గంజాయి, 3 సెల్ పోన్లు స్వాధీనం

**సూళ్లూరుపేట: మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పి.వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నాయుడుపేట డి ఎస్పి చెంచు బాబు పర్వేక్షణలో సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. మురళీ క్రిష్ణ, సూళ్లూరుపేట, తడ, ఎస్.ఐ.లు బ్రహ్మ నాయుడు, కొండ ప్ప నాయుడు, ఆధ్వర్యంలో శుక్రవారం గంజాయి ఆక్రమణ రవాణ పై ప్రత్యేక తనిఖీలు చేపట్టి గంజాయి అక్రమ రవాణ చేస్తున్న వారిని మన్నారు పోలూరు సమీపంలో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో 5 గురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 3,50,000 లక్షల విలువ చేసే 20 కేజీల గంజాయి 3 సేల్ పోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భం గా డి ఎస్పి.చెంచుబాబు మాట్లాడుతూ సూళ్లూరుపేటకు తమిళ నాడు, శ్రీ సిటీ. కంపినీలు ఉండడంతో గంజాయి అక్రమ రవాణా చేస్తూ యువకులను మత్తు పదార్ధాలకు అలవాటు చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా పట్టు బడిన వారిలో సత్యవేడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన తొండా ముని శేఖర్ 22 సం " సూళ్లూరుపేట మండలం ఆభాక గ్రామానికి చెందిన ఏ లింబేటి సునీల్, 26, ప్రధాన నిందులుగా ఉన్నారు. అదే విధంగా సూళ్లూరుపేట సూళ్లూరు కి చెందిన విన య్ 36, సత్యవేడు మండలం అప్పాయ పాలెం కు చెందిన సోడవరం జ్వా తీష్ కుమార్, తడ మండలం గద్ధ గుంట గ్రామానికి చెందిన రాజేష్, లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. మత్తు పదార్థాలకు అల వాటు పడి యువత వారి భవిషత్ ను నాశనం చేసుకుంటున్నారు. మత్తు కు బానిసలైన వారిని గుర్తించి వారికి ప్రత్యేకం గా వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను చేపడుతుందని అన్నారు. గంజాయి విక్రయాలపై కటి న చర్యలు తీసుకుంటా మని అన్నారు.



## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 27 కొత్త బైకులు...
### జిల్లాలోని పలు సబ్ డివిజన్లకు వాహనాల పంపిణీ...

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రజలకు మరింత సత్వరమైన సేవలు అందించేందుకు అధునాతన టెక్నాలజీ తో 27 ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు జెండా ఊపి పలు సబ్ డివిజన్లకు పంపిణీ చేశారు. శుక్రవారం ఏఆర్ పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర డిజిపి మంజూరు చేసిన 27 ద్విచక్ర వాహనాలకు వేద మంత్రం చరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆయా సబ్ డివిజన్లోని పోలీస్ సిబ్బందికి జెండా ఊపి ఎస్పీ హర్షవర్ధన్ రాజు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కోసం నూతన టెక్నాలజీతో కూడిన ద్విచక్ర వాహనాలు మన జిల్లాకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడకుండా సకాలంలో పోలీస్ సిబ్బంది స్పందించేలా అందుకు అనుగుణమైన టెక్నాలజీలతో కలిగిన వాహనాలను అందజేయడం జరిగిందన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వేగంగా సంఘటన స్థలానికి చేరుకునేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 2020 సంవత్సరంలో జిల్లాకు 15 వాహనాలు ట్రాఫిక్ కు కేటాయించారని, ఇప్పుడు మరో 27 వాహనాలను కేటాయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి లు రవి మనోహరాచారి, నాగ భూషణ రావు, డీఎస్పీలు శ్యాంసుందర్, రామ కృష్ణమాచారి, ఆయా సబ్ డివిజన్ల డిఎస్పీలు సిఐలు పాల్గొన్నారు.



## రాహుకాల అభిషేకంలో కొలువు తీరిన బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మ వారికి శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం అలంకరణ నిర్వహించారు. రాహుకాల సమయంలో అభిషేకంతో పాటు గంగమ్మను వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులను దివ్యదర్శనానికి క్యూలైన్ల ద్వారా పంపించారు. వీరితోపాటు రాహుకాల అభిషేకము నందు దంపతులు పాల్గొన్నారు. అనంతరం పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈఓ ఉప కమిషనర్ కాంబరం అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.



## నారా లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలసిన నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.

## పాఠశాలకు తాళం వేసిన గ్రామస్థులు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** మా బడి మాకే కావాలి స్కూలు తాళం వేసిన వేడం గ్రామ ప్రజలు శ్రీకాళహస్తి మండలం వేడం గ్రామపంచాయతీ లో ఉన్న వేడం ఎస్టి కాలనీ మా బడి మాకే కావాలి అంటూ నిరసన చేపట్టారు ఎన్నో సంవత్సరాలుగా వేడం గ్రామం మధ్యలో ఉంటూ గ్రామ ప్రజలకు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉన్న స్కూలుని దూరంగా మార్చుతో దీనివలన వర్షాకాలం పిల్లలు ఇబ్బంది పడతారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. ఈ మేరకు విలీనం స్కూలుకి తాళం వేసి తమ పిల్లలను దూర ప్రాంతాలకు స్కూలుకు పంపడానికి మేము అంగీకరించమని అవసరమైతే స్కూలు కి పంపమంటూ వెల్లడించారు.



## పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం : ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో ఓజిలి, పెళ్లకూరు మండలాలకు సంబంధించి మండల కన్వీనర్ల ఎన్నిక ప్రక్రియను ఎమ్మెల్యే విజయశ్రీ సారథ్యంలో టీడీపీ నియోజకవర్గ అబ్జర్వర్ జెడ్ శివప్రసాద్, మండల అబ్జర్వర్ రాజేశ్వరరావు, రత్నంల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి వారి అభిప్రాయాలను స్వీకరించారు. ఈ క్రమంలో పలువురు నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. కొత్తగా వచ్చిన వారికి కాకుండా పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించాలంటూ పలువురు నాయకులు కోరారు.

## వీరుల విందుల సౌందర్యలహరి పారాయణం

**చౌడపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్లలో గల వైష్ణవి దేవి ఆలయంలో జరుగుతున్న వారాహిమాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజున శుక్రవారం అమ్మవారి ఆలయంలో సౌందర్యలహరి పారాయణం వీనుల విందుల జరిగింది. మహిళ భక్తురాళ్ళు ఆలయం ముందు కూర్చుని సౌందర్యలహరి పారాయణం చేశారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకరాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. శివ విష్ణు బ్రహ్మ స్వరూపమైన అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులతో దేవస్థానం కిటకిటలాడింది. ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి భక్తులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. వారాహి దేవి నవరాత్రులలో అమ్మవారిని దర్శించి తరించాలని నిర్వాహకులు కోరారు.



## జిల్లా ప్రజా రవాణా అధికారిగా జగదీష్ బాధ్యతల స్వీకరణ

**తిరుపతి(ఆర్టీసీ),మేజర్ న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఉత్తర్వుల మేరకు తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారిగా ఎం.జగదీష్ శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయనను డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్,డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి.బాలాజీలు పుష్పగుచ్చం అందజేసి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేపు పలమనేరులో సాహిత్య సభ



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు లయన్స్ క్లబ్ నందు జూన్ 29 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాహిత్య సభ జరుగుతుంది. చిత్తూరు జిల్లా సీనియర్ కవి కథకుడు కీ.శే. సి. వేణు గురించి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధురాంతకం నరేంద్ర చే స్మారక ఉపన్యాసం పలమనేరు బాలాజీ రెండు పుస్తకాలు 'ఏకలవ్య కాలనీ' – కథా సంపుటి, 'లోపలేదో కదులుతున్నట్టు' – కవితా సంపుటి పరిచయ కార్యక్రమం వుంటుంది. స్వచ్ఛత ప్రచురణలు బెంగళూరు లయన్స్ క్లబ్ పలమనేరు, పలమనేరు రచయితల సంఘం సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రముఖ సాహితీవేత్తలు సి.భానుమూర్తి రెడ్డి, ఎన్. వేణుగోపాల్, ఆర్.ఎం.ఉమామహేశ్వర రావు, వి.ప్రతిమ, భూమన్, ఆచార్య కుసుమ కుమారి,సుంకోజి దేవేంద్రాచారి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, వంగాల సంపత్ రెడ్డి, పల్లిపట్టు నాగరాజు, ఎండపల్లి భారతి,కవితశ్రీ టి.ఎస్.ఏ.కృష్ణమూర్తి, దోర్నాదుల సిద్ధార్థ ,యువశ్రీ మురళి, తదితరులు పాల్గొంటారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలనుండి రచయితలు కవులు పాల్గొనే ఈ సభలో మధ్యాహ్నం సాహితీ వేత్తలతో ఇష్టాగోష్టి నిర్వహిస్తున్నారని, సాహితీ మిత్రులు,సాహిత్యాభిమానులు పాల్గొనాలన్నారు.

## ప్రశాంతంగా వార్డు కార్యదర్శుల బదిలీల కౌన్సెలింగ్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో వార్డు కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా సాగింది. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పర్యవేక్షించారు. గ్రామ, వార్డు సచివాలయ శాఖ జారీచేసిన ఉత్తర్వులు, బదిలీల మార్గదర్శకాలపై కమిషనర్ అవగాహన కల్పించారు. శుక్రవారం చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిధిలో చిత్తూరు, తిరుపతి నగరపాలక సంస్థలు, మదనపల్లి, పుంగనూరు, పలమనేరు,






కుప్పం, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి పురపాలక సంఘాల పరిధిలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న, బదిలీల కోసం ఆప్షన్ నమోదు చేసిన వార్డు కార్యదర్శులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు వార్డు అడ్మిన్ కార్యదర్శులు 153 మంది, వార్డు అమినిటీ కార్యదర్శులు 178, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు 143 మంది చొప్పున మొత్తం 474 మంది హాజరయ్యారు. కౌన్సిలింగ్ కార్యక్రమానికి తిరుపతి అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, చిత్తూరు సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, పురపాలక సంఘాల కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## హిందీ భాషా పరిక్షల్లో గిరిజన గురుకుల విద్యార్థుల ప్రతిభ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ నిర్వహించిన హిందీ భాషా పరిక్షలలో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ ఫిబ్రవరిలో నిర్వహించిన పరిక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. ఈ పరిక్షలకు పాఠశాల నుంచి 73 మంది హాజరు కాగా ప్రథమ శ్రేణిలో ప్రవేశిక, ప్రథమ, మధ్యమ, ఉత్తమ, విశారద వరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానా చార్యులు ఎన్. నాగేశ్వరావు తెలిపారు. ఎం. యోగితాబాయి, ఆర్. రేవతి, ఎం. శ్రావణి, ఎం. భార్గవి, అర్చనాంజలి బాయి, కే. పల్లవి ప్రథమ పరీక్షల్లో 93 శాతం మార్కులతో జిల్లాలో సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తమ పరీక్షలలో బి. అమృత 90 శాతం మార్కులతో జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థులు అభినందన సమావేశంలో విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు మల్లీశ్వరి, భానుమతి, వేణునాయుడు, నాగిరెడ్డి, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ శ్రీకాళహస్తి కేంద్ర వ్యవస్థా పకులు తాల్లపల్లి మల్లికార్జున్ నాయుడు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు. తల్లిదండ్రులు హిందీ పండిట్ విజయలక్ష్మిని అభినందించారు.



## ఇంజనీరింగ్ కార్మికులకు సంఘీభావం తెలిపిన మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా

**పుంగనూరు మేజర్ న్యూస్:**
పట్టణ పరిధిలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన 13వ రోజు నిరసన కార్యక్రమంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషా పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విరి డిమాండ్లను తక్షణమే పరిష్కరిచాలని ప్రభుత్వనిడిమాండ్ చేస్తున్నామన్నారు.

## కుప్పం లో చంద్రబాబు పర్యటన ప్రదేశాలను పరిశీలించిన అధికారులు

**శాంతిపురం మేజర్ న్యూస్:** టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 2, 3 తేదీలలో కుప్పం పర్యటించనున్న సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ, కడ పిడి మరియు పలువురు అధికారులు శాంతిపురం లో పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, కార్యదర్శి నాగరాజు, ఉదయ్ కుమార్, విజయరామి రెడ్డి, చంద్రశేఖర్ బాలకృష్ణ, మరియు పలువురు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.





## చెవిరెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ రోడ్డెక్కిన వైకాపా శ్రేణులు..

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ.. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు రోడ్డెక్కారు.. చెవిరెడ్డి కుటుంబంపై రాజకీయ కక్షలు తగదు అంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నల్ల జెండాలు చేతబట్టుకుని నిరసన తెలిపారు.. అంబ్కేర్ రాజ్యాంగం ముద్దు.. రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు.. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాస్వామ్య పరిరక్షకులు అందరూ ఏకమై ఏపీలో కనమరుగవుతున్న అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేయాలని వేడుకున్నారు. రామచంద్రాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. పచ్చికాపల్లం, తిరుపతి మార్గంలోని రామచంద్రాపురం కూడలిలో కొంత సేపు నిరసన వ్యక్తం చేసిన వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షసాధింపు చర్యలను ఎండగట్టారు. చంద్రబాబు పరిపాలన ధృతరాష్ట్రుని పాలనా వుందంటూ ఎద్దేవా చేశారు. మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి, యోగానంద రెడ్డి, సతీష్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సంజీవరెడ్డి, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, శంకర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, దేవరాజు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భాస్కర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మహేంద్ర బాబు, రాజేష్, సుబ్రహ్మణ్యం యాదవ్, సర్పంచ్ మురగయ్య, హిమాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, ఎస్సీ నాయకులు వెంకటేష్, నరేష్, పాటూరు మధు, పుష్ప కాంత్ రెడ్డి, మురళి రెడ్డి, నెల్లేపల్లి ప్రసాద్, కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

**తడ, మేజర్ న్యూస్:** తడ కండ్రిగ సచివాలయం-1ను ఎంపీడీవో శేఖర్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. సచివాలయంలో ఉన్న వసతులను సెక్రెటరీ కళా గాబ్రిల్‌ను అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి ప్రతి ఒక్క సిబ్బంది సమయపాలన పాటించాలని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రద్దకుంట, తడ కండ్రిగ సచివాలయంలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది ఉన్నారు.




## సూర్య దినపత్రిక ఎఫెక్ట్... చుక్కల నిడిగల్లు అక్రమ లేఔట్ పై కొరడా



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలం చుక్కల డిగల్లు సర్వే నెంబర్ 254 /4 254/ 4ఎ. 254 / 4 ఎ 1. 1 ఎకరా 72 సెంట్లు భూమి అక్రమ లేఔట్ పై శ్రీకాళహస్తి మండల పరిషత్ అధికారి కె పద్మజ. వారి సిబ్బంది శుక్రవారం అక్రమ లేఔట్ ను పరిశీలించారు. శుక్రవారం సూర్యా దినపత్రికలో పంచాయతీ అప్రూవల్. తుడ అప్రూవల్ లేకుండా వేశారని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రచురణ కావడం జరిగింది. సూర్యా దినపత్రిక వార్తకు స్పందించిన ఎంపీడీవో పై అధికారులు సూచనలతో శుక్రవారం లేవవుటు పరిశీలించడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ అప్రూవల్ తీసుకొని లేఅవుట్ వేయాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సర్వే నెంబర్లు లేఅవుట్ వివరాలు పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

## ఎన్టీఆర్ కాలనీవాసులకు సురక్షత తాగునీరు - మినరల్ వాటర్ ప్లాంట్‌కు భూమిపూజ...

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలోని ఎన్టీఆర్ కాలనీలో తాగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీవాసులకు నాణ్యమైన మినరల్స్‌తో కూడిన సురక్షిత తాగునీరు అందించేందుకు గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించగా, శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, "ఎన్టీఆర్ కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఈ ప్లాంట్ ఏర్పాటుచేయడం అత్యవసరం. ప్రజల ఆరోగ్యమే నా ప్రథమ ప్రాధాన్యత. ఈ ప్రాజెక్ట్ ద్వారా వందలాది కుటుంబాలకు నాణ్యమైన నీరు అందనుంది," అని అన్నారు. ఇది పేరూరు పంచాయతీలో చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాల్లో ఒక ముఖ్యమైన అడుగుగా పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి మాట్లాడుతూ, ఎంపీపీ చంద్రమోహన్ రెడ్డి గ్రామాభివృద్ధి పట్ల చూపుతున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి జ్యోతిశ్వర్ ప్రసాద్, టీడీపీ నాయకులు పేరూరు శ్రీనివాసులు, మహేష్, ముకుంద రెడ్డి, గంగాధర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిసి హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అయినటువంటి ఏ.మల్లికార్జునకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ హాస్టల్ విద్యార్థులకి మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, " బీసీ హాస్టల్స్ విద్యార్థుల ఆకలి కేకలు"పోస్టర్స్‌తో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ .ఉప్పర. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది.

## బీసీ హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకల పోస్టర్లు ఆవిష్కరణ

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** శుక్రవారం విజయవాడ నుందు బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి మరియు సంక్షేమ హాస్టల్స్ ఉన్న సమస్యల గురించి ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్ చర్చించడం జరిగింది.



# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంను సద్వినియోగం చేసుకోండి

## - ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా ఉచిత విద్యుత్‌తో పాటు ఆదాయం చేకూరుతుందని విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ కాపాడేందుకు పి ఎం సూర్య ఘర్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంతో ఎస్సీ ఎస్టీలకు రెండు కిలో వాట్స్ వరకు ఉచిత సోలార్ ఏర్పాటుచేస్తుందన్నారు. అదేవిధంగా 200 చదరపు అడుగులు సోలార్ ఏర్పాటు చేసుకుంటే 200 రూపాయలు చెల్లించడంతోపాటు మిగులు విద్యుత్ ను 2.9 రూపాయలకు విద్యుత్ ను కొనుగోలు చేస్తుంది అన్నారు. అదేవిధంగా బీసీ, ఓ బీసీ లకు ఒక కిలో వాట్ కు 30 వేల రూపాయలు సబ్సిడీ అందిస్తుందన్నారు. దీంతోపాటు బీసీలకు అదనంగా 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదే విధంగా బ్యాంకు రుణాలు పొందే సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. సోలార్ ఏర్పాటు చేసిన వెంటనే ఒక వారం రోజులలో సబ్సిడీ వారి లబ్ధిదారుల ఖాతాలో జమవుతుందన్నారు. ఐదు సంవత్సరాల్లో బ్యాంకు రుణాలు పూర్తి అవుతుందని తెలిపారు. సోలార్ సిస్టం 25 సంవత్సరాల వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాడుకోవచ్చని తెలిపారు. రైతులకు అగ్రికల్చర్ ఫీడర్ కింద ఐదు నుండి పది ఎకరాల స్థలం ఉంటే రెండు మెగావాట్ల యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దీంతో నాణ్యమైన విద్యుత్ పొందవచ్చు అన్నారు. రైతులు వ్యవసాయానికి ఉపయోగపడని భూమి ఉంటే ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దీని వల్ల ఒక ఎకరానికి సంవత్సరానికి 31 వేల రూపాయలు తెలుస్తుంది అన్నారు. చిత్తూరు జిల్లాలో 86 వేల ఎస్సీ ఎస్టీలు వినియోగదారులు ఉన్నారని వీరిలో 36 వేల మంది కి ఆన్లైన్ లో రిజిస్టర్ చేయడం జరిగింది అన్నారు. ఇతరులు 14 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు 2200 మంది ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా అప్లై చేసుకోగా 1022 మందికి సోలార్ సిస్టమ్స్ కనెక్షన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ వినియోగదారులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు బస్సుల నిర్వహణపై సమీక్ష

**తిరుపతి (ఆర్టీసీ), మేజర్‌న్యూస్:** త్వరలో రానున్న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బస్సుల మరమ్మత్తు, నిర్వహణ, ఐదు అంచుల తనిఖీ వ్యవస్థ,వాటి పనితీరుపై ఏపీఎస్‌ఆర్టీసీ జిల్లా అధికారుల సమీక్ష సమావేశం శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం నందు నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.జగదీష్,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్,డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి.బాలాజీ, జిల్లా కార్యాలయ అసిస్టెంట్ ఇంజనీర్ మహేంద్ర పాల్గొని పలు విషయాలపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో రానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు గత నెల రోజులుగా తిరుపతి-తిరుమల మధ్య బస్సులను నడపడానికి చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఐదు అంచుల తనిఖీ వ్యవస్థను ఏర్పాటు చేసి,అందులో మొదటి దశ పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.ఈ దశలో గుర్తించబడినటువంటి అనేక అంశాలను సరిచేసి,ఆపై ఇతర అంశాలను కేంద్ర కార్యాలయం సహకారంతో నిర్వహించబడేలా తగు ఆదేశాలను జోనల్ వర్క్ షాప్ అలాగే స్టోర్స్ వారికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.తరువాత రెండవ దశ పనుల పనితీరు సమీక్షించిన తరువాత ఆపై దశలను సరైన క్రమ పద్ధతిలో నిర్వహించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

## చుక్కల నిడిగల్లు చెరువు మట్టి అక్రమ రవాణాపై చర్యలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం చుక్కల నిడిగల్లు చెరువు నుండి మట్టి అక్రమ రవాణాపై శ్రీకాళహస్తి తాహసిల్దార్ జనార్దన్ రాజు తన సిబ్బంది ద్వారా చుక్కల నిడిగలు చెరువు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది తెలుగుదేశం పార్టీ పేరు చెప్పి చెరువు మట్టి ఇతర ప్రాంతాలు వారికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధింత గ్రామాల్లో చెరువు మట్టి పంచాయతీ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. లేఅవుట్లు. భూస్వాములు. ధనవంతులు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చెరువు మట్టి తోలుకునే అవకాశం లేదని తెలిపారు. ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్,లాసెట్ ఫలితాల్లో.. ఎస్పీడబ్ల్యూజేసీ విద్యార్థినుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన ఏపీ ఎంసెట్,లాసెట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి.. అత్యుత్తమ ఫలితాలను సాధించిన శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలను టిటిడి డీఈవో వెంకట సునీల్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి మరియు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.శుక్రవారం జరిగిన విద్యార్థినిల అభినందన సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి మాట్లాడుతూ..ఇంటర్మీడియట్ సిలబస్ తో పాటు ప్రతివారం ఎంట్రన్స్ పరీక్షలకు సంబంధించి టెస్ట్ లు నిర్వహించి ఎప్పటికప్పుడు వారికి తగిన తర్ఫీదు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఇందులో పి.వంశిక ఎంసెట్ లో 10729వ ర్యాంకు సాధించి కళాశాల టాపర్గా నిలిచారన్నారు. తర్వాత స్థానంలో పీ.రేవతి-ఎంసెట్ ర్యాంక్ -24891, ఎం.శ్రీలక్ష్మి -ఎంసెట్ ర్యాంక్ 11175, కే.సాహితీ చందన - ఎంసెట్ ర్యాంక్ -14310,పి.లక్ష్మి -ఎంసెట్ ర్యాంక్ -14032,పి.శిరీష -ఎంసెట్ ర్యాంక్-8303,టి.రోషిని-ఎంసెట్ ర్యాంక్-14229, వి.విష్ణు ప్రియ -ఎంసెట్ ర్యాంక్-11106, సి.హేమ-ఎంసెట్ ర్యాంక్ -14295, ఎం.గంగోత్రి-ఎంసెట్ ర్యాంక్ -22184, బి.లావణ్య -ఎంసెట్ ర్యాంక్-26655, టి.సాయి కీర్తన-ఎంసెట్ ర్యాంక్ -28001,ఎం.మహాలక్ష్మి-లా సెట్ ర్యాంక్ -206, ఏ.ప్రవల్లిక,లా సెట్ ర్యాంక్ -279, ఎం.మహాలక్ష్మి కర్నూల్ సిల్వర్ సెట్ లో కూడా 3వ ర్యాంక్ సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ వివరించారు.







## ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని 3 ఎఫ్ జోనల్ హెడ్ మురళి తెలిపారు. శుక్రవారం తొట్టంబేడు మండలం శివనాథపురం గ్రామంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో రైతు నాగలక్ష్మి తన పొలంలో 155 ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ ఫాం సాగు ఆశాజనకంగా ఉందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ సాగుకు పురుగుమందులు, ఎరువులు పెద్దగా అవసరం ఉందన్నారు. ఒకసారి వేస్తే సుమారు 6 సంవత్సరాల పాటు మంచి దిగుబడి ఇస్తుందన్నారు. నీరు కూడా పెద్దగా అవసరం లేదన్నారు. రైతులు ఆయిల్‌ఫాం సాగుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ పార్టీ నాయకులు మోహన్ నాయుడు కస్టర్ ఆఫీసర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.






## నూతన సాంకేతికత అవకాశాలను అందిపుచ్చుకుని ఎంఎస్ఎంఈలు మరింతగా ఎదగాలి

**- రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పరిమిత ఉద్యోగ కల్పనలో ఎంఎస్ఎంఈ ల పాత్ర అభినందనీయం**

**- రాష్ట్ర ఎంఎస్ఎంఈ , సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నూతన సాంకేతికతను అవకాశాలను అందిపుచ్చుకుని ఎం ఎస్ ఎం ఈ లు మరింతగా ఎదగాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ , సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల దినోత్సవం 2025 కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం స్థానిక తాజ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.పి. సోమనాథ్, రాష్ట్ర ఎంఎస్ఎం ఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర రావు, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ సిఈఓ. ఎం.విశ్వ, తిరుపతి, సత్యవేడు ఎంఎల్ఎలు ఆరణి శ్రీనివాసులు, కె.ఆదిమూలం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ లతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సాంకేతికతను అవకాశాలను అందిపుచ్చుకుని ఎం ఎస్ ఎం ఈ లు మరింతగా ఎదగాలన్నారు. ప్రపంచ MSME దినోత్సవాన్ని తిరుపతిలో నిర్వహిస్తున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులకు మంత్రి హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. నిన్న జరిగిన రివర్స్ బయ్యర్ - సెల్లర్స్ మీట్ లోపాల్గొన్న వారిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఈ సంవత్సరానికి MSME డే థీమ్ అయిన "సస్టైనబుల్ గ్రోత్, ఇన్నొవేషన్కు MSMEల పాత్రను పెంపొందించడం" పై ఎస్.పి. సోమనాథ్ ప్రసంగం అత్యంత ప్రేరణాత్మకంగా ఉందన్నారు. టెక్నాలజీ స్వీకరణ, పరిశ్రమ పునరుజ్జీవన MSMEల అభివృద్ధికి ఆయన సూచనలు అమూల్యమైనవన్నారు. MSME ఛైర్మన్ శివ శంకర రావు తమ్మిరెడ్డి MSME రంగానికి సంబంధించి పలు అంశాలపై గౌరవంగా పనిచేస్తున్నారని రివర్స్ బయ్యర్ - సెల్లర్స్ మీట్ ను విజయవంతం చేయడంలో ఆయన పాత్ర కీలకమైనదన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఎంతో ఉత్సాహంగా తోడ్పాటును అందిస్తున్నారని ఆయన భాగస్వామ్యం MSMEలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి, సత్యవేడు ఎంఎల్ఏ లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ సలహాదారు డా.ఎస్.పి.సోమనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని తాపత్రయ పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ సిఈఓ ఎం.విశ్వ స్వాగతోపన్యాసం చేస్తూ ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవాన్ని తిరుపతిలో నిర్వహించడం శుభసూచకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే లక్ష్యం తో పని చేస్తోందన్నారు. 175 నియోజవర్గ కేంద్రాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కులను ఏర్పాటు చేయనుందని అన్నారు. దేశ, రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు ఎం ఎస్ ఎం ఈ రంగం దోహదపడుతుందన్నారు. నేటి కార్యక్రమంలో 9 ఎం.ఓ.యు లను కుదుర్చుకోవడం జరుగుతోందని అలాగే ఆర్‌బిఎస్ఎం ట్రాకర్ ప్రారంభిస్తున్నామని, RAMP Explainer v1 & MSME Scheme Book ను అతిదులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిని వెంకటేశ్వర ప్రతిమను అందించి శాలువా తో సత్కరించారు.అలాగే కార్యక్రమానికి హాజరైన అతిథులకు, విశేష ప్రతిభ కనబరచిన ఎంఎస్ఎంఈలకు జ్ఞాపికలను అందించి సత్కరించారు. నెలా ఖరులో పదవీ విరమణ చేయనున్న రాష్ట్ర ఎంఎస్ఎంఈ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ సుదర్శన్ బాబును మంత్రి శాలువ, జ్ఞాపికను అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.








## రోడ్లు విస్తరించి ఇబ్బందులు లేకుండా చూస్తా : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని 44, 43 డివిజన్ పరిధిలోని రోడ్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం పరిశీలించారు. ముఖ్యంగా 44వ డివిజన్ పరిధిలోని నర్సరీ వీధిని ఇంజినీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి వీధి మొత్తం పరిశీలించారు. రోడ్డు ఆక్రమణలతో అంబులెన్స్ వచ్చే పరిస్థితి వీధిలో లేకపోవడంతో ఇటీవల ఇద్దరు చనిపోయినట్లు స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టి తీసుకు వచ్చారు. అలాగే డ్రైనీజీ సమస్యతో దుర్వాశనకు తోడు దోమల బెడద ఎక్కువుగా ఉన్నట్లు వారు ఎమ్మెల్యేకి చెప్పారు. వర్షం పడితే డ్రైనేజీ నీరు నిల్వ ఉండిపోతుండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆ ప్రాంతవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు రోడ్డును పూర్తి స్థాయిలో విస్తరిస్తే తమ ఇళ్ళు దెబ్బతింటాయని నర్శరీ వీధి వాసులు ఎమ్మెల్యే కి తెలిపారు. నర్శరీ వీధిలో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం 76 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు విస్తరణ ఎలా చేయాలి అనేది ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చిం నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగుండా రోడ్డు, డ్రైనేజి సమస్యను పరిష్కరిస్తామన్నారు. 43వ డివిజన్‌లో డ్రైనీజి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పోరేటర్లు వరికుంట్ల నారా యణ, నరసింహాచ్చారి, నరేంద్ర, సికే రేవ తి, శైలజ, దూది కుమారి, రాధ, రాజారెడ్డి, మహేష్ యాదవ్, దూది శివ, కార్పొరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, డీసీపీ మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116